ఆలయం వద్ద బోర్ ఏర్పాటు

బోథ్, ఆగస్టు 8: బోథ్‌లోని సాయినగర్, బుడగ జంగం కాలనీవాసులకు ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఇచ్చిన మాట ప్రకారం దుర్గామాత ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్‌ను గురువారం మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ ప్రారంభించారు. ఎమ్మెల్యేకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, రమణ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

ఉట్నూర్, ఆగస్టు 8: బ్యాంకులలో అందించే చాలా రకాల సేవలను ప్రజలు, ఖాతాదారులు వినియోగించుకోవాలని ఉట్నూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ మేనేజర్లు అవినాశ్, రాజు, మణికుమార్, సునీల్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఎండపెల్లి శేషన్న, ఖాతాదారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ముథోల్, ఆగస్టు 8 : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో శివకుమార్ సూచించారు. గురువారం రాంటెక్ గ్రామంలో ఫీవర్ సర్వేను పరిశీలించారు. ఆయన వెంట ఏఎన్ఎంలు, ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాలి

ఎదులాపురం, ఆగస్టు 8 : ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి అశోక్ .అరుణ్ పాల్గొన్నారు.

పాఠశాలలో క్విట్ ఇండియా ఉద్యమం డే

తలమడుగు, ఆగస్టు 8: కజ్జర్ల ప్రాథమిక పాఠశాలలో గురువారం క్విట్ ఇండియా ఉద్యమం డే నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హైదరాబాద్ యాదశంకర మెమోరియల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు తాగునీటి బాటిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ట్రస్ట్ చైర్మన్ సంగిశెట్టి బాబు, హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవన్‌కుమార్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సమీర్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను పాటించాలి

బోథ్, ఆగస్టు 8 : మన సంస్కృతీ సంప్రదాయాలను పాటించాలని బోథ్ జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ పంద్రం శంకర్ అన్నారు. గురువారం బోథ్ విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ రెడ్డి, కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అసత్యాలు, విద్వేషాలను తిప్పి కొట్టాలి

బోథ్, ఆగస్టు 8: సోషల్ మీడియా వేదికగా వచ్చే అసత్య, విద్వేష పోస్టులపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ తిప్పి కొట్టాలని బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ సూచించారు. గురువారం బోథ్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల రమేశ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బ్లాక్ కమిటీ అధ్యక్షుడు ప్రపుల్ చందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఖానాపూర్ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కల్యాణ్, ఆదిలాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ రవి కిరణ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ఎదులాపురం, ఆగస్టు 8: జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. న్యాయవాద దంపతులు అమృత్‌రావ్, కవితలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులను సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంతోష్, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 8 : నిర్మల్‌లోని శ్రీనగర్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు గురువారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ కౌన్సిలర్ తులసీ నర్సాగౌడ్, అధ్యక్షుడు భాసుచందర్, సాయినాథ్, శ్రీను, సాగర్, కాలనీ వాసులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

భైంసా, ఆగస్టు 8 : భైంసాలోని బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణమంజుల, జ్యోతి, మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్‌ను అందించండి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 8: వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అందించాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్‌లోని విద్యుత్ శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల షెడ్డును పరిశీలించారు. విద్యుత్ ఇబ్బందులు ఏర్పడకుండా వెంటనే మరమ్మతలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వాటర్‌ప్లాంట్ యజమానులు అనుమతి తీసుకోవాలి

ఇచ్చోడ, ఆగస్టు 8: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ యజమానులు సంబంధిత శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ రామారావ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో వాటర్ ప్లాంట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. అనుమతి లేని ప్లాంటు యజమానులకు మెమోలు జారీ చేశారు. మూడు రోజుల్లో పూర్తి వివరాలు అందించాలని సూచించారు. సమావేశంలో ఆర్ఐ హుస్సేన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర వాసి మృతి

బజార్‌హత్నూర్, ఆగస్టు 8: బజార్‌హత్నూర్ మండలం బలన్‌పూర్ గ్రామ సమీపంలో మహారాష్ట్రలోని కిన్వట్‌కు చెందిన చౌహాన్ సురేశ్ గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఇచ్చోడ-నుండి సోనాల వైపు వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి పై చౌహాన్ సురేశ్ మృతి చెందాడు. .సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్‌కు అవమానం

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ వేదికపై మాట్లాడుతుండగా వెనక నిలబడ్డ ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్

ఖానాపూర్, ఆగస్టు 8 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ శివారులోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులను వేదికపైకి ఆహ్వానించారు. కానీ.. మున్సిపల్ కమిషనర్ మనోహర్‌ను ఆహ్వానించకపోవడంతో వేదికపై కార్యక్రమం ముగిసే వరకు నిలబడి ఉన్నారు. ఆయన కంటే తక్కువ స్థాయి అధికారి మున్సిపల్ డీఈ సంతోష్ మాత్రం కూర్చొని ఉన్నాడు. ప్రజాప్రతినిధులు వేదికపై కూర్చున్నప్పటికీ అధికారిని వేదికపైకి పిలవకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ

బోథ్ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న తేజాపూర్, బుగ్గారం గ్రామస్తులు

నేరడిగొండ, ఆగస్టు 8 : బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు నేరడిగొండ మండల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వచ్చిన విషయం తెలిసిందే. మండలంలో సాగునీటి వసతి చాలా తక్కువగా ఉండడంతో తేజాపూర్, బుగ్గారం లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు కుప్టి ప్రాజెక్టు , నియోజకవర్గంలో ఇతర సమస్యలపై డిప్యూటీ సీఎంతో ఎమ్మెల్యే ప్రస్తావించారు. దీంతో డిప్యూటీ సీఎం రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేరడిగొండలో గురువారం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలపై పూర్తిగా దృష్టి సారించి సఫలం కావడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్మీ జవాన్ కుటుంబానికి పరామర్శ

గౌలిగూడ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ దినేశ్ భార్య ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను గురువారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సవాయిరాం, జాదవ్ రమేశ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నాయకులు రాథోడ్ సురేందర్, ప్రతాప్‌సింగ్, గ్రామస్తులు ఉన్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించాలి

కుభీర్: వీరేగాంవ్‌లో రికార్డులు పరిశీలిస్తున్న నిర్మల్ అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

కుభీర్, ఆగస్టు 8 : అధికారులు గ్రామాల్లో తరచూ పర్యటించి పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మండలంలోని వీరేగాం గిరిజన తండాను గురువారం ఆయన సందర్శించారు. ముందుగా సెగ్రిగేషన్ షెడ్డు, వైకుంఠధామంలో కలియతిరిగారు. జీపీ రికార్డులను పరిశీలించారు. జేపీఎస్ సూర్య ప్రసాద్ నాలుగు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న దానిపై వేరిఫికేషన్ చేశారు. ప్రతి జీపీలో మొక్కలు నాటించి పచ్చదనంతో కలకలలాడే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో మోహన్‌సింగ్, ఏపీఓ హరిలాల్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కార్యదర్శుల పని తీరు పరిశీలన

భైంసాటౌన్, ఆగస్టు 8 : భైంసా మండలం కోతుల్‌గాం, లింగా గ్రామాల కార్యదర్శుల రెగ్యూలరైజేషన్ కోసం బుధవారం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జీపీలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో పర్యటిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధిక సంఖ్యలో మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో మోజంహుస్సేన్, కార్యదర్శులు ఉన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు తప్పవు

ఎదులాపురం, ఆగస్టు 8: విద్యాసంస్థల నందు ర్యాగింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో పాఠశాలలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల రక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలు, పాఠశాలలో ర్యాగింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా వేధిస్తే డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు.

మాజీమంత్రి సోదరుడు మృతి

అంతిమ యాత్రలో పాల్గొన్న రాజకీయ నాయకులు, గ్రామస్తులు

జైనథ్, ఆగస్టు 8 : మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న సోదరుడు జోగు పోతారెడ్డి గురువారం తనువు చాలించారు. దీపాయిగూడ గ్రామంలో నివాసముంటున్న ఆయన స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాజకీయ ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు దీపాయిగూడకు చేరుకున్నారు. జోగు పోతారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ గ్రామానికి చేరుకొని జోగు రామన్నను పరామర్శించారు. సోదరుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అంతిమయాత్రను నిర్వహించగా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, రాజకీయ ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని తుది వీడ్కోలు పలికారు.

వ్యాధులపై అవగాహన అవసరం

విద్యార్థులతో ర్యాలీ తీస్తున్న అధికారులు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 8: వానకాలంలో సంభవించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం నిర్మల్‌లోని బాష్యం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కౌన్సిలర్ సురేందర్, కరస్పాండెంట్ కౌశిక్, ప్రిన్సిపాల్ ప్రశాంత్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

కలెక్టర్‌కు మొక్కను అందిస్తున్న ఈడీ శంకర్

నిర్మల్ అర్బన్, ఆగస్టు 8 : నిర్మల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఎన్రాల శంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

12న పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్

నిర్మల్ అర్బన్, ఆగస్టు 8: నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్, డిప్లమా ఇన్ మెకానిక్‌లో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 12వ తేదీన స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. అర్హత గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 11తేదీలోపు కళాశాలలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు 9908864830 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్

దస్తురాబాద్, ఆగస్టు 8 : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం సమ్మె నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు లింగన్న, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నర్సయ్య, రామన్న, అంజన్న, రవి, రాజేందర్, రాజలింగు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్

ఖానాపూర్, ఆగస్టు 8: ఖానాపూర్ ప్రాంత ప్రజలకు తాగునీరందించే కుమ్రం భీం చౌరస్తాలోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద రెండు వాటర్ ట్యాంకులు, పైపులైన్ నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ భూమిపూజ చేశారు. అమృత్-2 పథకం ద్వారా రూ. 22.50 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ సంతోష్, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవాలి

ఖానాపూర్ టౌన్, ఆగస్టు 8 : విద్యార్థులు లక్ష్యంతో చదవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ అన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఎమ్మెల్యేకు ఉద్యోగులు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ కావలి సంతోష్, హెచ్ఎం కాంతారావు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 8: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. దంతన్‌పల్లిలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధాకర్, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో మహేశ్, ఏపీవో రజినీకాంత్, ఎఫ్ఆర్వో అరుణ, వైద్యురాలు అనురాధ, ఈసీ విజేశ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

నార్నూర్, ఆగస్టు 8 : నార్నూర్ మండలం నాగల్‌కొండ గ్రామానికి చెందిన రాథోడ్ నీలబాయి-దిగంబర్‌కు గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నార్నూర్ సహకార సంఘం చైర్మన్ సురేశ్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ వసంత్‌రావ్, నార్నూర్ పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, నాయకుడు సుల్తాన్ ఖాన్, పవార్ ఉత్తమ్, జాదవ్ దత్తా, మాణిక్‌రావు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

ఎదులాపురం, ఆగస్టు 8 : సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ సూచించారు. గురువారం స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మత్స్యశాఖ సహకారంతో ఖానాపూర్ శివారులోని మురుగు నీటి గుంతల్లో గంబూషియా చేపపిల్లలను వదిలారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వైసీ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

నాటిన మొక్కలకు రక్షణ చర్యలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 8: మండలంలో నాటిన మొక్కలకు రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు డీఆర్డీవో కుటుంబరావ్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హీరాపూర్‌లో ప్రధానరోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టీఏలు సంతోష్, మహేందర్, గణేశ్, జాదవ్ విఠల్, వాల్గోండా జీపీ కార్యదర్శి జీవన్ ఉన్నారు.

ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

బేల, ఆగస్టు 8 : ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని మండలప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్ సూచించారు. మండల కేంద్రంలో మండలప్రత్యేకాధికారి, ఎంపీడీవో మహేందర్‌కుమార్, మండల వైద్యాధికారి వంశీకృష్ణతో కలిసి కేజీబీవీ విద్యార్థులతో శివాజీ కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ వామన్ రావ్, కేజీబీవీ ప్రత్యేకాధికారి నవీన, ఆశకార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఆగస్టు 8 : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మురుగు కాల్వలో మందు స్ప్రే చేయించారు. సిరికొండలో కళాజాత బృందం పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ పెంటన్న, కానిస్టేబుళ్లు, కళాకారులు పాల్గొన్నారు.

భైంసా, ఆగస్టు 8 : భైంసాలో మున్సిపల్, అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం.. పచ్చదనంపై ర్యాలీ తీశారు. వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. డాక్ట్ కమ్లేశ్, వైద్య సిబ్బంది ఖలీం, నరేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

గుంజ సతీశ్

కుంటాల, ఆగస్టు 8 : కుంటాల మండలం లింబా(కే) గ్రామానికి చెందిన గుంజ సతీశ్ (34) అదృశ్యమైనట్లు ఎస్సై రజనీకాంత్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం సుభాష్‌నగర్‌కు చెందిన సతీశ్ లింబా(కే) గ్రామంలో నివాసముంటున్నాడు. జూలై 12న ఇతను భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు అతని భార్య ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇతను ఇంతకుముందు రెండు, మూడు సార్లు ఇంట్లో నుంచి వెళ్లిపోయి వారం, పది రోజులకు తిరిగి ఇంటికి వచ్చాడని భార్య తెలిపినట్లు ఆయన తెలిపారు. ఆచూకీ తెలిస్తే కుంటాల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

యువతి అదృశ్యం

ఎదులాపురం, ఆగస్టు 8: మావల పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యమైనట్లు ఏఎస్సై యూనుస్ తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి కనబడడం లేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాము కాటుతో బాలుడి మృతి

కుభీర్, ఆగస్టు 8 : పాము కాటుతో బాలుడు మృతి చెందిన ఘటన కుభీర్ మండలం బెల్గాం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాలేరావు సురేశ్-వైజంతాబాయికి కూతురు, ఇద్దరు కుమారులున్నారు. వైజంతాబాయి రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. పెద్ద కుమారుడు నవీన్(13) బుధవారం పత్తి చేనులో కూలీ పనికి వెళ్లాడు. కలుపు తీసిన కుప్పలు ఎత్తి పోస్తుండగా కాలికి పాము కాటు వేసింది. గమనించని బాలుడు మధ్యాహ్నం అన్నం తిన్న తర్వాత కూడా కుప్పలు ఎత్తిపోశాడు. కొద్దిసేపటికి తండ్రికి ఫోన్ చేసి నాకు వాంతులు అవుతున్నాయని కళ్లు తిరుగుతున్నాయని చెప్పాడు. ఎవరి బైక్ మీద అయినా రావాలని తండ్రి చెప్పాడు. అప్పటికీ నవీన్ అస్వస్థతకు గురై చేను వద్ద ఉన్న షెడ్డులోని మంచంపై పడుకున్నాడు. చేను యజమాని, కుటుంబ సభ్యులు భైంసా ఏరియా దవాఖానకు తరలించగా పాము కాటుతో అప్పటికే బాలుడు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. నవీన్ మృతితో గ్రామంలో విషాదం నెలకొన్నది.

చిత్తగూడ కల్వర్టుకు మరమ్మతు

నార్నూర్, ఆగస్టు 8 : ఇటీవల కురిసిన భారీ వర్షానికి కోతకు గురైన కల్వర్టుకు మరమ్మతు చేపట్టామని బాబేరుఘరి పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. గురువారం బాబేరుఘరి గ్రామ పంచాయతీ పరిధిలోని చిత్తగూడ కల్వర్టుకు మొరం వేసి గుంతను పూడ్చేశారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

ఎదులాపురం,ఆగస్టు8: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం జిల్లా కోర్టులో క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు ప్రారంభించారు. న్యాయమూర్తులు దుర్గరాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, న్యాయవాదులు ఉన్నారు.

జర్మనీలో రైతు బిడ్డకు డాక్టరేట్

భీంపూర్, ఆగస్టు 8 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో రైతు కుటుంబానికి చెందిన సామ శ్రీనివాస్‌రెడ్డి, మమతల కుమారుడు సాయికిరణ్‌రెడ్డి గురువారం జర్మనీలోని